
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 35 | 08-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## ఉత్తర కుమారా.. ఏం ఉద్ధరించావ్?

ఉత్తరాంధ్రలో 4 మెడికల్ కాలేజీలకు ఇచ్చింది రూ.2,12 కోట్లే..

నీ రుషికొండ ప్యాలెస్కు రూ.500 కోట్లు ఖర్చు చేశావ్

మాజీ సీఎం జగన్ కు తెలుగుదేశం పార్టీ కౌంటర్

ఎల్లుండి నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు వైసీపీ అధినేత

'రూ. 2100 కోట్ల అంచనా వ్యయంతో 4 మెడికల్ కాలేజీలకు పెట్టిన మొత్తం ఖర్చు రూ.212 కోట్లు. కానీ, విలాసవంతమైన రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి జగన్ చేసిన ఖర్చు రూ.500 కోట్లు' అంటూ మాజీ సీఎం జగన్ పై టీడీపీ ఆరోపణలు గుప్పిస్తోంది. 'ఉత్తర కుమారా.. ఇదేనా నువ్వు ఉత్తరాంధ్రలో ఉద్ధరించిన కథ ' అంటూ ట్వీట్ చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎల్లుండి ఉత్తరాం ధ్రలోని నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరిం ఉత్తరాంధ్రలో 4 మెడికల్ కాలేజీలకు ఇచ్చింది



### లెక్కలతో సహా టీడీపీ ట్వీట్లు

జగన్ ఉత్తరాంధ్ర పర్యటన నేపథ్యంలో టీడీపీ ఎదురుదాడి మొదలు పెట్టింది. లెక్కలతో సహా వివరిస్తూ ట్వీట్లు చేస్తోంది.




నర్సీపట్నం మెడికల్ కాలేజి అంచనా వ్యయం రూ.500 కోట్లు కాగా ఖర్చు పెట్టింది 11.37 కోట్లు మాత్రమేనని వెల్లడించింది.



### తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు.




## తెలంగాణపై చంద్రబాబు ఫోకస్

- కొత్త అధ్యక్షుడిని ప్రకటించే చాన్స్
- జూబ్లీహిల్స్ బైపోల్, స్థానిక ఎన్నికల వేళ కీలక పరిణామం

తెలంగాణ రాజకీయాలపై టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారు. రాష్ట్రం లో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ సాయంత్రం పార్టీ తెలంగాణ నేతలతో కీలక సమీక్ష నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ బైపోల్, స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన క్రమంలో ఈ పరిణామం ఆసక్తిని రేపుతోంది. రాష్ట్రంలో టీడీపీకి క్షేత్ర స్థాయిలో క్యాడర్ ఉన్నా పార్టీ ఎన్నికల్లో పోటీకి దూ రంగా ఉంటూ వచ్చింది. గత అసెంబ్లీ, పార్లమెంట్ జల వివాదాల ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంచాయితీ నడుస్తోంది. బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంలో ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ కాంగ్రెస్ను టార్గెట్ చేస్తోంది. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ సైతం ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ది. ఇటువంటి తరుణంలో తెలంగాణలోకి టీడీపీ రీ ఎంట్రీ అంటే రాజకీయంగా ఎవరికిన్నికల్లోనూ పోటీ చేయలేదు. అయితే జూబ్లీహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయబోతోందా? లేక ఏపీలో బీజేపీ, జనసేనతో కూటమిగా ఉన్న నేప థ్యంలో ఇక్కడ బీజేపీకి మద్దతు ఇస్తుందా? అనేది తేలా ల్సి ఉంది. టీడీపీ నిర్ణయం రాష్ట్ర ఎన్నికల రాజకీయంపై ఖచ్చితంగా ప్రభావం చూపే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.

## కారుణ్యమూర్తి మహర్షి వాల్మీకి

### ఘన నివాళులర్పించిన సీఎం చంద్రబాబు



పరిస్థితుల ప్రభావంతో కిరాతకుడిగా వ్యవహరిం చినా.. తపస్సుతో మహనీయుడుగా మారి ప్రపంచాని కే జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి మహర్షి వాల్మీకి అని సీఎం చంద్రబాబు నాయుడు కొనియా డారు. సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇ తిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చంద్రబాబు పూలమాల వేసిన ఘన నివాళి అర్పించారు. జ్ఞాన సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి అన్నారు. వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని, ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృ తమని ట్విట్టర్ లో సీఎం పేర్కొన్నారు. పవన్ కల్యాణ్, లోకేశ్ శుభాకాంక్షలు వాల్మీకి జయంతి సందర్భంగా ప్రజలందరికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేశ్ శుభా కాంక్షలు తెలిపారు. శ్రీరామచంద్రుని దివ్య చరిత్రను అందించిన మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి అని కొనియాడారు.



## టీడీపీ నేత కుటుంబానికి లోకేశ్ పరామర్శ

### పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడుకు ఘన నివాళి

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం గడ్డంవారిపల్లిలో ఇటీవల మృతిచెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్వళ పరామర్శించారు.

## తాడేపల్లి ప్యాలెస్ చుట్టే కల్తీ మద్యం మూలాలు

### నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం



కల్తీ మద్యం మూలాలు మొత్తం తాడేపల్లి ప్యాలెస్ చుట్టేన్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో కల్తీ మద్యం వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపింఉన్నాయని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ కల్తీ మద్యం తయారు చేసే దొంగల ముఠాను పట్టుకుంది తమ ప్రభుత్వమే నని గుర్తు చేశారు. ఆ గుట్టు మేము విప్పితే.. జగన్ కనిపెట్టినట్లు సంబరాలా ప్రశ్నించారు. జగన్ మద్యం కుంభకోణాన్ని పక్కదారి పట్టించేందుకే కొత్త నాటకాలు చేస్తు అని గతంలో చారు. కల్తీ మద్యం మృతులపై వైసీపీ నాయకులు హేళన చేసి మాట్లాడారని విమర్శిం చారు. నేడు కల్తీ మద్యంపై వైసీపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నిందితులు ఎంతటి వారైనా "ఉపేక్షించేది లేదని మంత్రి అనగాని స్పష్టం చేశారు.



## శోభాయమానంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈవో

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఇవాళ అత్యంత వైభవంగా జరిగింది. గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు వేకువజా మున ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె.శీనానా యక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయ కొట్టారు. అశేష భక్తజనం ఉత్సాహంగా పా ల్గొన్నారు. ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ, ము ఖ్య అతిథులు శ్రీనివాస్ శాస్త్రితో కలిసి భక్తులతో అమ్మవారి గిరి ప్రదక్షిణలో ముందుకు సాగారు. వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకు న్నారు. పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగు తాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణలో సంప్రదాయ కళా ప్రదర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.




## మీరు సగం.. మేము సగం

## విజయానికి ఇది ఒప్పందం!

బిహార్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చింది. నవంబర్లో జరిగే ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి . అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగఠ్బంధన్ సీట్ల పంపకాలపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా, జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా , చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్జనశక్తి పార్టీ , ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్సమతా పార్టీ భాగం. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఎల్జేపీకి భాజపా 25 సీట్లు ఆఫర్ చేసింది. హెచ్ఏఎంకు ఏడు, ఆర్ఎల్ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా పాసవాన్తో చర్చలు జరుగుతున్నాయని, ఆయన వాటాకు వెళ్లే స్థానాల సంఖ్య పెరిగితే, మాంఝీ-కుశ్వాహాకు కేటాయించే సీట్ల సంఖ్యలో కోత పడే అవకాశం ఉంది. అదే జరిగితే వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఆఫర్ చేసి బుజ్జగించనున్నట్లు సమాచారం.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పరిశ్రమలు, మత్స్య శాఖ కమిషనర్లు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉంటారు. వీరితోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్ ద్వారా నామినేట్ అయ్యే మత్స్యకార వర్గానికి చెందిన సభ్యులు ఈ కమిటీలో ఉండనున్నారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ కమిటీ కృషి చేయనుంది. మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్లాస్టిక్ వినియోగం నిరోధించాలి : కలెక్టర్ రాజాబాబు,ప్రశాంత ఐఏఎస్ కృష్ణయ్య

ఒంగోలు : ప్రజలకి చేరువ ప్రతినిధి





సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్పర్సన్ , రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఒకవైపు దీని వినియోగాన్ని నివారించి, మరోవైపు ఇప్పటికే ఉన్న వ్యర్థాలను రీసైకిల్ , రీయూజ్ చేయటం ద్వారా సర్క్యులర్ ఎకానమీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. మంగళవారం ఒంగోలు వచ్చిన ఆయన కాలుష్య నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనములో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఇతర అధికారులతో వివిధ అంశాలపై కృష్ణయ్య చర్చించారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా, ముఖ్యంగా ప్రకాశం వంటి జిల్లాలలో ఉపాధి అవకాశాలు పెంచాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదే సమయంలో కాలుష్యాన్ని కూడా తగ్గించడంపై దృష్టి సారించాల్సిన అవసరం సంబంధిత శాఖలపై ఉందన్నారు. ఇప్పటికే గ్రానైట్స్ తో పాటు మత్స్య, వ్యవసాయ- దాని అనుబంధ రంగాలలో అవలంబిస్తున్న విధానాల ద్వారా వస్తున్న వ్యర్థాల వలన పర్యావరణం కాలుష్యం అవుతున్న తీరుపై ఆయన చర్చించారు. ఆయా రంగాల ద్వారా వస్తున్న వ్యర్థాలను రీయూజ్ చేయటంపై దృష్టి పెట్టాలని అధికారులకు చెప్పారు. ఈ దిశగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వ్యర్థాలను ఉపయోగించుకుని వివిధ ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లను ఏర్పాటు చేసే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే ఆరోగ్యపరమైన, పర్యావరణ సంబంధ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీకి ప్రభుత్వం అనుమతులు ఇవ్వనందున పొరుగు రాష్ట్రాల నుంచి రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆయన చెప్పారు. వీటిని వినియోగిస్తే విధించే జరిమానాల గురించి చిల్లర వర్తకులకు కూడా అవగాహన కల్పించాలని, అదే సమయంలో తక్కువ ధరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ప్రత్యామ్నాయాలను కూడా చూపించాలని చెప్పారు. బయోడీగ్రేడబుల్ సంచులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని, సర్కులర్ ఎకానమీకి కూడా ఊతమిచ్చినట్లు అవుతుందని వివరించారు. ఈ దిశగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య చెప్పారు. పరిశ్రమలతో పాటు రైల్వే స్టేషన్లు, బస్సు స్టేషన్ల పరిసరాలు శుభ్రంగా నిర్వహించడంపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రానైట్ పరిశ్రమల వ్యర్థాలను ఉపయోగించి స్థానికంగానే ఇతర ఉత్పత్తులు తయారుచేసేలా ఉన్న అవకాశాలను గుర్తించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రానైట్ వ్యర్థాల కోసం నిర్దిష్ట స్థలం గుర్తింపు, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఒంగోలులో నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయింపుపైనా కృష్ణయ్య చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నివారణ, వివిధ రంగాల ద్వారా వచ్చే కాలుష్యాన్ని నివారించేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్ పర్సన్ చేసిన సూచనలను సంబంధిత శాఖలు సమన్వయంతో అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో డిపిఓ వెంకటేశ్వరరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ.ఈ. రాఘవరెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్డిఓ కళావతి, జిల్లా వ్యవసాయ అధికారి ( ఇంచార్జ్) రజనీకుమారి, డీఎస్ఓ పద్మశ్రీ, ఏపీ ఎం.ఐ.పీ. పీ.డీ. శ్రీనివాసులు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ గోపీచంద్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, అన్ని మునిసిపాలిటీలు, అటవీ, రవాణాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే ముక్కు

కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి



మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ హాలు నందు మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని మౌలిక వసతులైన నీరు, విధ్యుత్ సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మురుగు కాలువలను శుభ్రం చేసి దోమల నియంత్రణ కొరకు ఫాగింగ్ చేయాలని లేని యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సి, ఎస్టి స్మశాన వాటికల నిర్మాణాలకు ప్రధమ ప్రాధాన్యత ఇవాలన్నారు. రానున్న మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా కనిగిరి పురపాలక సంఘం పరిధిలో 20 వార్డులను డీలిమిటేషన్ ఆఫ్ ఎలక్షన్ వార్డుల ప్రకారం ప్రభుత్వ ఆదేశానుసారం 28 వార్డులుగా ప్రతిపాదించడం జరిగినదని టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సువర్ణ కుమార్ ప్రొజక్టర్ ద్వారా హద్దులను వివరించారు. మునిసిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలోని సమస్యలను కౌన్సిలర్లు, అధికారులతో కలిసి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని రెండు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేసి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి వారితో ప్రారభించనున్నట్లు తెలిపారు. కనిగిరి మునిసిపల్ సమావేశంలో 62 అంశాలను మునిసిపల్ పాలక సిబ్బంది ఆమోదం తెలిపారు. కనిగిరి మునిసిపల్ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ కనిగిరి పురపాలకసంఘంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డు పొందిన సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, టిపిఎస్ సువర్ణ కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం రోడ్డుపై బైఠాయింపు

- వారం రోజుల్లో పరిష్కారం చేయకపోతే ఎంపీడీవో కార్యాలయం ముట్టడి


అనకాపల్లి : ప్రజలకి చేరువ



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొత్తూరు పంచాయతీ గొల్లపేట గ్రామంలో50 కుటుంబాలు 250 మంది జనాభా నివసిస్తున్నారు. 2023-24 సంవత్సరంలో జల జీవన్ మిషన్ ద్వారా 10000 వాటర్ ట్యాంక్ నిర్మాణం చేశారు. 22000 లక్షల రూపాయలు నిధులు ఖర్చు పెట్టారు. రెండు రోజులు మాత్రమే నేను ఇచ్చారు. నేటికీ ఈ సంవత్సరం నుండి ట్యాంకు ద్వారా నీరు ఇవ్వడం లేదు. ప్రత్యేక బోరు షెడ్డు నిర్మాణం చేశారు. ఇంటింటే కొళాయి ఏర్పాటు చేశారు. కానీ నీరు ఇవ్వకపోవడంతో గ్రామంలో ఉన్న బోరు నుండి నీరు కలుషిత నీరు వస్తుంది. దీనివల్ల తరచూ అనారోగ్యం గురవుతున్నాము. నీటి కాలుష్యం వల్ల ఆసుపత్రులు పాలవుతున్నాము ఈ నీరు తాగడం వల్ల తెలుసు అనారోగ్యం గురవడం జరుగుతుంది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నేటికీ పట్టించుకోలేదు. ఈ విషయం ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఫిర్యాదు చేయగా. నేను కొత్తగా వచ్చాను. నా టైం లో ఇది జరగలేదు. గతంలో జల్జీవన్ మిషన్ నిర్మాణం చేశారు. సమాధానం ఇచ్చారు. ఇంటి పన్ను చెల్లిస్తున్నాము. నీళ్లు ఇవ్వపోవడం వల్ల ప్రివేటు బోరు బావులు నుండి నుండి బోరు బావులు నుండినీరు తోడుకొని తెచ్చుకుంటున్నాము. కరెంటు నెలలో కనీసం కారు రోజులనే ఉండడం లేదు. దీనివల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే పందించే. విద్యుత్ అధికారులతో సంప్రదించి. నిర్మాణం చేసిన వాటర్ ట్యాంకు. మోటరుకు విద్యుత్ సరఫరా చేసి నీరు వచ్చేటట్లుగా చేయాలని. అధికారులు వేడుకోవడం జరిగింది. అనంతరం ర్యాలీగా గ్రామాలకు వెళ్లి. వాటర్ ట్యాంకును పరిశీలన చేయడం జరిగింది. తక్షణమే అధికారులు స్పందించకపోతే ఎంపీడీవో కార్యాలయం వద్ద బిందువులతో ముట్టడిస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈ చిరంజీవి. గొల్లపేట గ్రామస్తులు మద్దతుగా నిలిచారు.. మెలం సత్యవతి.మెలం మెలం అచ్చి అమ్మాఅచ్చి అమ్మా చందాక రాజబాబు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు ముఖ ఆధారిత హాజరుకు ఈ.కె.వై.సీ తప్పనిసరి.

- పి.డి. ఆర్.పూర్ణిమా దేవి



చోడవరం ప్రజలకి చేరువ ప్రతి నిధి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ముఖ ఆధారిత హాజరు నిమిత్తం ఎన్.ఎం.ఎం.ఎస్. యాప్ ద్వారా నమోదుకు ఈ.కె.వై.సీ తప్పనిసరి అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి.డి ఆర్.పూర్ణిమ దేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ.కె.వై.సీ లో భాగంగా ఉపాధి వేతన దారుని ముఖమును ఆధార్ కార్డుతో పోల్చి నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనుల్లో ఒకరికి బదులు మరొకరు పనికి రాకుండా నియంత్రించేందుకు ముఖ ఆధారిత హాజరను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. ఈనెల 4 నుండి ఎన్.ఎం.ఎం.ఎస్., ఈ.కె.వై.సీ ప్రారంభమైందని, ప్రతి ఉపాధి పనిదారులు తమ క్షేత్ర సహాయకుడు (ఫీల్డ్ అసిస్టెంట్) వద్ద ఈ.కె.వై.సీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ.కె.వై.సీ లేనివారికి ఉపాధి పనులు, వేతన చెల్లింపులు నిలిపివేయబడతాయని తెలియజేశారు.

## వాల్మీకి మహర్షి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం

కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి



వాల్మీకి మహర్షి జీవితం ఈ సృష్టి ఉన్నంతకాలం మనందరికి స్ఫూర్తినిస్తుంది. పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కనిగిరి పట్టణం గార్ల పేట రోడ్డులోని వెంకటేశ్వర్ల స్వామి దేవస్థానం వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, బీసీ సీనియర్ నాయకులు దేవరాజుగట్టు శివ కాశయ్య, బొప్పరాజు వెంకట సుబ్బారావు, వాల్మీకి బోయ సంఘం నాయకులు వల్లేపూ వెంకటేశ్వర్లు, స్టేట్ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గడ్డి నరసింహులు, టిడిపి పట్టణ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాల్,కండ్లగుంట గురుప్రసాద్,డి. వెంకట్రావు,గడ్డి వెంకట సుబ్బులు,నల్లబోతుల చిన్న నారాయణ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించాలి

- ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి



ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పాత కూచిపూడి పల్లెలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు శాసన సభ్యులను ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భక్తి భావనలు పెంపొందించుకొని సనాతన ధర్మం పాటించాలని కోరారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు కమిటీ సభ్యులు శాసనసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

చీమకుర్తి ప్రజలకు చేరువ ప్రతినిధి



సంతనూతలపాడు ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సంతనూతలపాడు పి హెచ్ సి లో పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యం యు పి హెచ్ సి లోనూ అర్జీలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు పని ఒత్తిడి పెరిగిందని ఒత్తిడిని తగ్గించాలని, పనికి తగ్గ కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇస్తున్న జాతీయ సెలవులు పండగ సెలవులు వారాంతపు సెలవులు ఆశాలకు వర్తింపజేయాలని కోరారు. 2 జి మొబైల్ స్థానంలో 5జి మొబైల్ సిమ్ ఇవ్వాలని, దహన సంస్కారాలకు 20 000 రూపాయలు ఇవ్వాలని అన్నారు.పి.హెచ్ .సి కి వెళ్ళిన ప్రతి సందర్భంలోనూ టి.ఏ,డి.ఏ లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు యజమానులు కనుగుణంగా మార్చుతూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ చేసిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు డి మాధవి, పిచ్చమ్మ ,సుజాత , సుకన్య, పద్మ ,కృష్ణవేణి పాల్గొన్నారు.

## జగన్ ను కలిసిన కదిరి బాబురావు

తాడేపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి



తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ,విద్యా ,వైద్య ,సంక్షేమ రంగాలను నీరుగార్చారని ,కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ఎండ గట్టాలని,అలాగే వైసీపి చేపట్టబోయే కార్యక్రమాల అమలు కార్యాచరణ ,పార్టీ బలోపేతం కు తీసుకోవాల్సిన చర్యలు గురుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశనిర్దేశం చేశారని కదిరి బాబురావు తెలిపారు

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- తహశీల్దార్ వి.లావణ్య

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



కందుకూరు తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా బ్రహ్మర్షి వాల్మీకి చిత్రపటానికి తహశీల్దార్ వి.లావణ్య వేసి నివాళ్ళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రాజు, ఉదయ భాస్కర్, మహేష్, వెంకటేశ్వర్లు,శాంతి, పలువురుపాల్గొన్నారు.

# విద్యార్థులకు జి ఎస్ టి పై అవగాహన

– ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు



ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి

ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ కే. శ్రీనివాసరావు అధ్యక్షతన జి ఎస్ టి పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం లో కామర్స్ అధ్యాపకురాలు జ్యోతి జి ఎస్ టి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, హనుమంతరావు, రఫీ, గంగా భవాని, సుబ్బాచారి, శ్రీనివాసులు, సుభాషిణి, మాధవరెడ్డి, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, వల్లూరయ్య పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల కు వేతనాలను పెంచాలి

వలేటివారిపాలేం ప్రజలకు చేరువ ప్రతినిధి



వలేటివారిపాలెం లో మంగళవారం ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ వలేటివారిపాలెం మండల కన్వీనర్ కన్వీనర్ సాదు చెన్నకేశవులు, కో కన్వీనర్ ఎస్.డి. గౌస్ బాషా లు పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రం లో జరుగుతున్న సిఐటియు మండల, జిల్లా, అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. 2026 జనవరి 4న విశాఖపట్నం లో జరిగే బహిరంగ సభ కు మన ప్రాంతం నుండి అధిక సంఖ్య లో కార్మికులు, ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్లు చేస్తున్న న్యాయమైన సమ్మెకు ఆశాలు, సీఐటీయూ తరఫున మద్దతు తెలియజేశారు. ఆశా ల సమస్య లపై వలేటివారి పాలెం సిహెచ్ఓ శివరామయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ ) నాయకులు నాయకులు జీ. ఆదిలక్ష్మి, ఎల్ పద్మ,జీ. చంద్రకుమారి, పి.లక్ష్మి రాజ్యం తోపాటు, వలేటివారిపాలెం పి.హెచ్.సి లోని ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జిఎస్టి, సేవింగ్స్ పై అవగాహన

ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి




ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జిఎస్టి 2.0 మరియు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమంలో భాగంగా వాణిజ్య శాస్త్ర విభాగం మరియు అర్థశాస్త్ర విభాగం వారు కళాశాల విద్యార్థులను స్థానికంగా ఉన్న మమే కి ఫీల్డ్ ట్రిప్ తీసుకొని వెళ్లడం జరిగింది. బిషూర్ అనే మామిడి పండ్ల ప్రాసెసింగ్ మరియు ఎగుమతి కంపెనీకి ఫీల్డ్ ట్రిప్ తీసుకెళ్లడం జరిగింది . ఆ సంస్థ యజమాని ఎర్ర జొన్న బాలచంద్ర విద్యార్థులకు తన వ్యాపార మెలుకవల గురించి అందులో తయారీ విధానాల గురించి ప్రస్తుత జీఎస్టీ సంస్కరణల వల్ల మమే లు ఎన్నో ప్రోత్సాహకాలు పొందుతున్నారని విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఈ రంగంలో ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ స్టార్టప్స్ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చక్కని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం బాబురావు వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్ హరిత విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవిత, ఆరోగ్య బీమా కు ఊతమిస్తున్న జిఎస్టి2.0

– ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి

కందుకూరు,ప్రజలకి చేరువ ప్రతినిధి

జీవిత ,ఆరోగ్య బీమాకు సంబంధించిన ప్రీమియంలపై జీఎస్టీ ని రద్దు చేయడం వల్ల ఎక్కువమంది ప్రజలు జీవిత బీమా పాలసీలు తీసుకుని తమ జీవితాలను పదిలంగా ఉంచుకునే అవకాశాలకు మార్గం సుగమనమైందని టీఆర్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన సూపర్ జీఎస్టీ 2.0 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ జీవిత, ఆరోగ్య బీమాలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం వల్ల అనేకమంది పేద, మధ్యతరగతి ప్రజానీకం ఇన్సూరెన్స్ వైపు మొగ్గ చూపే అవకాశం అధికంగా ఉందన్నారు. ఇన్సూరెన్స్ చేయడం వల్ల వారి జీవితం పదిలంగా, భరోసా తో కూడిన ఆర్థిక స్వావలంబన దిశగా పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావుగారు, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కె. హజ రత్తయ్యగారు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చుండూరి బాబురావు, అర్థశాస్త్ర అధ్యాపకులు ఎం. మాల కొండయ్య తదితరులు పాల్గొని, జీఎస్టీ పై సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు అందించారు.

# వైకాపా నేత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ



వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణం కేసులో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మోహిత్‌రెడ్డి ఏ-39గా ఉన్నారు.

# సలో విజయవాడకు తరలిన యుటిఎఫ్ నేతలు

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

సిపిఎస్ రద్దు, ఆర్థిక విద్యారంగ పరిరక్షణ కోసం ఫ్యాప్టో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం నుంచి యుటిఎఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ యుటిఎఫ్ సీనియర్ కామ్రేడ్ ముక్కు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు సిపిఎస్ రద్దు గురించి ఆలోచించకపోవడం, ఆర్థికపరమైనటువంటి బకాయిల చెల్లింపులో నిర్లక్ష్య ధోరణి, ఉపాధ్యాయుల ఉద్యోగుల జీతభత్యాల పెంపుపై పిఆర్సి కమిటీ నియమించకపోవడం కడు శోచనీయం అని పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ ఖాజారహంతుల్లా మాట్లాడుతూ ఉపాధ్యాయులపై యాపుల భారాన్ని తగ్గించాలని, అనవసరపు కార్యక్రమాలు ఉపాధ్యాయులపై రుద్దరాదని, ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి మాట్లాడుతూ పని ఒత్తిడి తగ్గించాలని, వెంటనే బకాయి ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని తెలియచజేశారు. చలో విజయవాడ కార్యక్రమానికి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం. రాము, కనిగిరి, వెలిగండ్ల, పిసి పల్లి,




హనుమంతునిపాడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు పట్నం నరసింహం, టి వి సుబ్బారెడ్డి, ఉమహేశ్వరీ, ఏసుబాబు, రమేష్, బాలకృష్ణ, యం వెంకటేశ్వరరెడ్డి, పి యం రసూల్, యస్ శ్రీనివాసులు, ఎస్.కె ఖాజా నాయబరసూల్, సిహెచ్ రవి, ఎస్ తిరుపతి, కె.వి రామారావు, బి రుశేంద్ర, ఎస్.కె రహమాత్, ఎస్.కె సందానీబాషా, ఆర్ కాశయ్య, ఎస్.కె రహంతుల్లా, పి శ్రీనివాసులు, జై కృపారావు, కే సుబ్బయ్య, ఎస్.కె పుల్లయ్య, ఎస్.కె అబ్దుల్ రాజాక్, టి రాజేష్, ఎస్ ప్రసాదరెడ్డి తో పాటు భారీగా యుటిఎఫ్ కార్యకర్తలు తరలివెళ్లారు

# చేవూరు హైస్కూల్లో హెచ్ ఐ వి, ఎయిడ్స్, డ్రగ్స్ పై అవగాహన

గుడ్లూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

గుడ్లూరు మండలం లోని చే వూరు గ్రామంలో హై స్కూల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో హై స్కూల్ హెచ్ఎం యం వి సత్యమూర్తి సహకారంతో హెచ్ ఐ వి, ఎయిడ్స్, డ్రగ్స్ వ్యాధులు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ యం మాట్లాడుతూ హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారి పట్ల వివక్షత చిన్న చూపు చూడకూడదు అని అలాంటి వారికి



అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని, ప్రభుత్వం వారు అలాంటి వారికి అన్ని ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, హెచ్ ఐ వి ఎయిడ్స్ బారిన ఏ విద్యార్థి పడకుండా, మంచి భవిష్యత్ కలిగి ఉండాలని తెలియజేసినారు స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుచు హెచ్ ఐ వి అనేది ఒక వైరస్ అని ఇది ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని అవి సురక్షితం కాని లైంగిక సంబంధం కలుషితమైన రక్త మార్పిడి కలుషితమైన సూదులు, సిరంజీలు హెచ్ ఐ వి తో జీవిస్తున్న తల్లి గర్భవతి అయిన పుట్టబోవు బిడ్డకు వస్తుందని తెలియజేసినారు


ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ప్రతి నెల ఏ ర్ టి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఎ ర్ టి మందులు క్రమం తప్పకుండా వాడేవారికి ప్రభుత్వం వారు ఎ ర్ టి ఫించన్ ఇవ్వడం జరుగుతుందని, తెలియజేసినారు కనుక గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ హెచ్ ఐ వి పరీక్షలు చేయించుకొని వారి యొక్క హెచ్ ఐ వి స్థితిని తెలుసుకొనవలెను అని హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారికి భారత ప్రభుత్వం వారు 2017 న చట్టం అమలు చేయడం జరిగినది అని ఈ చట్టం ప్రకారం వారికి అన్ని విధాలుగా హక్కులు కల్పిస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో హెచ్ యం సార్ , ఉపాధ్యాయులు యం , ఆదిలక్ష్మి , టి శివరవమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

దర్శి/పొదిలి ప్రజలకి చేరువ ప్రతినిధి

దర్శి నియోజకవర్గం కురిచేడు మండల కేంద్రంలో రాహుల్ గాంధీకి మద్దతుగా వైఎస్ షర్మినార్ రెడ్డి ఆదేశాల మేరకు సంతకాల సేకరణలో భాగంగా కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య పాల్గొనడం జరిగింది. ఓట్ల చోరీని, ఓటర్ల జాబితాలో అవకతవకలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కైపు వెంకటకృష్ణా రెడ్డి,కురిచేడు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ చిన్న మీరావలితో కలిసి

మంగళవారం కుర్చేడు పట్టణం లో ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటనరసయ్య మాట్లాడుతూ సమాజం సక్రమంగా నడవాలంటే ఏదో ఒక వ్యవస్థ అవసరమని ,అందులో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశానికి వెన్నెముకలాంటిదని అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణవాయువు అని ,అటువంటి ఎన్నికలకు అవకతవకలు లేని సక్రమమైన ఓటర్ల జాబితా గుండె కాయ లాంటిదని వారన్నారు. దురదృష్టవశాత్తు ఓటరు జాబితా అవకతవకలు ఎన్నికల్లో డబ్బు పంపిణీ విచ్చలవిడిగా బీజేపీ దొంగ ఓట్లు వేయడం పరిపాటి అయిందని దీనివలన ప్రజాస్వామ్యం అప హాస్యం పాలవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు .ప్రజాస్వామ్య పరిరక్షణ



కోసం ,రాజ్యాంగ పరీక్ష కోసం కాంగ్రెస్ పార్టీ ఈ విషయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో సంతకాల సేకరణ ఉద్యమం దేశవ్యాప్తంగా చేపట్టింది. అందులో భాగంగా ఈనెల 15 నుండి వచ్చేనెల 15వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాటం రమణారెడ్డి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ పెద్ద ఖాదర్ బాషా, పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ పాఠశాలలో జీఎస్టీ పై అవగాహన

పొన్నలూరు ప్రజలకు చేరువ ప్రతినిధి

పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒకే దేశం – ఒకే పన్ను అనే విధానంలోకి తీసుకొచ్చి జీఎస్టీ ని పరిచయం చేయడం వస్తు సేవల పన్ను నాలుగు దశలలో విధించటం అనంతరం ఈ నాలుగు రకాల పన్ను విధానాలను రెండు రకాలుగా సరళీకృతం చేయడం ద్వారా సామాన్య ప్రజలకు, రైతులకు కార్మికులకు, విద్యార్థులకు వైద్య సేవలు పొందే వారికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనేది పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.



వెంకటేశ్వరరావు గారు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి .సుజాత మండల విద్యాశాఖ అధికారులు .రవిచంద్ర హరిబాబులు వస్తు సేవలపన్ను ప్రాధాన్యత ను విద్యార్థులకు వివరించారు. అనంతరం 8, 9, మరియు 10 తరగతి విద్యార్థులకు సూపర్ సేవింగ్స్ పైసాయంత్రం 3 గంటలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే 6 నుండి 10 తరగతి విద్యార్థులకు పెయింటింగ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది. వ్యాసరచన లో 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా మొదటి స్థానంలో ఎన్ మురళి కృష్ణ రెండవ స్థానంలో కే మధురిమ మూడవ స్థానంలో కే మధులత లను ఎంపిక చేయడం జరిగింది అలాగే డ్రాయింగ్, పెయింటింగ్ కాంపిటీషన్లో 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో . మృదులామృత రెండవ స్థానంలో లక్ష్మీ బిందు మూడవ స్థానంలో ప్రజ్ఞలను ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి. సుజాత మండల విద్యాశాఖాధికారులు రవిచంద్రబాబు. హరిబాబులు పర్యవేక్షించారు.

# ప్రజల భద్రత దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేం

విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. "జగన్ పర్యటన రోజే విశాఖలో మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ ఉంది. మ్యాచ్‌కు జనం భారీగా హాజరయ్యే అవకాశమున్నందున పోలీసు బందోబస్తు అందించాల్సి ఉంది. విశాఖ నుంచి జగన్ రోడ్ మార్గంలో మాకవరపాలెం వెళ్లే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వైకాపా శ్రేణులు ర్యాలీగా వెళ్తే జాతీయ రహదారి బ్లాక్ అవుతుంది. రోడ్ బ్లాక్ అయితే తమిళనాడులో విజయ్ ర్యాలీలో జరిగినట్టు తొక్కిసలాట జరగవచ్చు. ప్రజల భద్రత దృష్ట్యా ఆయన పర్యటనకు అనుమతి ఇవ్వలేము. ఇదే విషయాన్ని నేరుగా వారికి లేఖలో తెలియజేస్తున్నాం" అని సీపీ తెలిపారు.



# ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

కొండపి నియోజకవర్గంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో మంత్రి డా. స్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణాలపై మంత్రి చర్చించారు. నియోజకవర్గానికి మంజూరైన 66 శానిటరీ కాంప్లెక్స్ యూనిట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టంగూటురులో పీఎం అజయ్ కింద రూ.45 లక్షలతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం , జడ్పీ నిధులు రూ. 25 లక్షలతో పొన్నలూరు రావులకొల్లు ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం వెంటనే మెదలుపెట్టాలన్నారు. నియోజవర్గంలోని 6 మండలాల్లో ఎక్కడ నీటి సమస్య ఉన్నా తన దృష్టికి



తీసుకురావాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉంటూ ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే తక్షణమే పరిష్కరించాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# "వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవతా విలువలకు నిత్య స్ఫూర్తి" జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్.,

**- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**

అనకాపల్లి,: ప్రజలకి చేరువ

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ద్వారా మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శ భావాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అవలంబించుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సింహా ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ



గారు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ "వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవజాతికి మధురమైన మార్గదర్శి కావ్యం. యుగాలు గడిచినా కూడా సమాజానికి ఆదర్శంగా నిలిచే విలువలను అందించింది. మనం ఆయన బోధనలను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మానవత్వం వికసిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, నర్సీపట్నం సబ్‌డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, లక్ష్మి, అలాగే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండోసోల్ భూదాతల తో సమీక్ష సమావేశం



**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ**

కందుకూరు,ప్రజలకి చేరువ ప్రతినిధి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సబ్ కలెక్టర్ హిమ వంశీతో కలిసి కరేడు వద్ద నిర్మితమవుతున్న

ఇండోసోల్ పరిశ్రమకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపాలెం, రామకృష్ణాపురం, ఉలవపాడు, చేవూరు,రావూరు,కరేడు పలువురు రైతులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అందరికీ న్యాయం జరుగే విదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి నేగోసియేషన్ కమిటీ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఎంత మేర నగదు చెల్లించవలసిందో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ ,జ్ ఎం రాజ శేఖర్, అఫ్మీప్ జ్ఎం శివకుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం సాటుకున్న మానవతసభ్యులు

పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిధి

మానవత్వం మంట కలుస్తున్న ఈరోజుల్లో రోడ్డుపై అనాథగా పడి ఉన్న వృద్ధుడిని అతని గమ్యస్థానానికి పొదిలి మానవత సభ్యులు చావుబతుకుల్లో ఉన్న ఓ వ్యక్తని పొదిలి మానవతస్వచ్ఛంద సభ్యులు అతని గమ్యస్థానానికి చేర్చారు. పొదిలి నడిబొడ్డున ఉన్న పెద్ద బస్టాండ్ సెంటర్ లోని బ్రిడ్జ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ఒక వృద్ధుడిని వదిలివేశారు. తెల్లవారిన తరువాత చూసినవారు చనిపోయాడనుకుని వదిలేశారు. ఇంతలో అబ్దుల్లా అనే ఆటో డ్రైవర్ అతను బతికే ఉన్నాడని నిర్ధారించుకుని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఉన్న షాది ఖానా లో పడుకోబెట్టి నీళ్ళు ,టిఫిన్ పెట్టారు. అనంతరం మానవత స్వచ్ఛంద సంస్థ పొదిలివారికి ఫోన్ చేయడంతో స్పందించిన సభ్యుడు బండి అశోక్ అక్కడి వెళ్ళి అతని నీ పరామర్శించి ఫోటో తీసి అతని వివరాలను వాట్సప్ ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. అతను వెంకయ్య స్వామి గుడి వెనుక నివసించే బలగాని వెంకయ్య అని అక్కడి స్థానికులు దీపక్ అనే యువకుడు అతని వివరాలతో కూడిన



సమాచారం అందించాడు. వెంటనే అశోక్ మరియు అబ్దుల్లా,ఖాసీం మరొకరు ఆటోలో అతను ఉండే నివాస ప్రాంతంలో అతనిని వదిలి బంధువులకు అప్పగించారు.

# ప్రమాద స్థాయిలో కోనాం


**- నీరు విడుదల చేసిన అధికారులు**

చీడికాడ ప్రజలకు చేరువ ప్రతినిధి

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం జలాశయం నీటిమట్టం పూర్తి స్థాయి నీటి మట్టం 101.25 గాను ప్రస్తుతం 99.90 మీటర్లకు చేరింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 600 క్యూసుక్కుల వర్ధనీరు జలసానికి వచ్చి చేరుతుండడంతో నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరింది. దీంతో అధికారులు అప్రమత్తమై ఒక గేటు ద్వారా 400 కుసుక్యులు నీరు నదిలోనికి



విడిచిపెడుతున్నారు. నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువనకు మరింత నీరు విడిచిపెట్టడం జరుగుతుందని నది పరివాహక




ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ఇన్చార్జి ఏఈ నారాయణరావు దొర తెలిపారు.

# గుంతలు గుంతలు గా ఏర్పడిన రోడ్ల ను పట్టించు కొని అధికారులు

ప్రజలకు చేరువ ప్రతినిధి



బొల్లపల్లి మండలంలోని పలుకురు పంచాయతీ రామాపురం గ్రామం నుండి తండాలు, కనుమలచెరువు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వర్షాలు అధికంగా కురవడంతో రోడ్లు గుంతలు గుంతలుగా మారిపోయాయని వాహనదారులు అన్నారు. ఆ గుంతలలో వర్షపు నీరు నిలబడి బస్సు లు, ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిల్ లు ప్రయాణం కష్టతరంగా ఉందన్నారు. గుంతలు గుంతలుగా తయారయయి. అధికారులు స్పందించి రోడ్లు వేసి ప్రయాణికులకు గ్రామ ప్రజలకు మేలు చేయాలని ప్రజలు వాహనదారులు కోరారు.

# పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

ప్రజలకు చేరువ ప్రతినిధి



మండలంలోని క్రైస్తవులు తమ ప్రార్థన మందిరాలు నిర్మించుకున్న స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ దానియాలకు పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ దానియేలు కు వినతిపత్రం అందించారు. ఎంతోకాలంగా క్రైస్తవ ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేసుకున్న స్థలాలకు ఆయా మందిరాల పేరుపై పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని వినతితో కూడిన సంతకాలు చేసి తహసిల్దార్ అందించారు. ఉన్నత అధికారుల దృష్టికి పంపిస్తానని డానియల్ అన్నారు.

# వీఆర్ఏల ధర్నాకు అధికారుల సహకరించండి

ప్రజలకు చేరువ ప్రతినిధి



రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు తలపెట్టిన ధర్నాకు అధికారులు సహకరించాలని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ కోరారు. సోమవారం తాసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు. 13'14 తారీకుల్లో విజయవాడలో దీక్షలు జరుగుతాయని 15న మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వీఆర్ఏలు హాజరు కావాలన్నారు. పెదకూరపాడు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు బాజీ, సాయిబాబు, రోశయ్య, శ్రీ మోను, సీతారామరాజు పాల్గొన్నారు.

# పరస- కంభంపాడు రాకపోకలకు అంతరాయం.

ప్రజలకు చేరువ ప్రతినిధి



పరస గ్రామం నుంచి కంభంపాడు మీదుగా గుంటూరు వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న లో లెవల్ బ్రిడ్జి పొంగిపొర్లుతుంది. వరద ఉధృతి అధికంగా ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయని వాహనదారులు తెలిపారు. గుంటూరు వెళ్లేవారు పరస వైపు కాకుండా మరో రూటు చూసుకోవాలని ఎంపీడీవో సూచించారు. బ్రిడ్జిల వద్ద వీఆర్ఏ, వీఆర్వోలను ఏర్పాటు చేశామని వాహనాలు రాకపోకలు నిలిపివేశామన్నారు.

# వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కన్నా

ప్రజలకు చేరువ ప్రతినిధి



పట్టణం లోని 12వ వార్డు నందు రామాయణన్ని మధుర కావ్యంగా మలిచి జాతికి సన్మార్గన్ని నిర్దేశించిన మహనీయుడు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులిచింతలకు చేరుతున్న వరద నీరు

ప్రజలకు చేరువ ప్రతినిధి



పులిచింతల ప్రాజెక్టుకు వరద నీరు చేరుతుంది. ఇన్ఫ్లో 70 వేల మూడు వందల లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుందని ఈ ఈ గుణకర్ రావు తెలిపారు. అవుట్లో 64,582 లక్షల క్యూసెక్కుల నీరు అవుట్ లో విడుదలవుతుందని ఆయన అన్నారు. రెండు గేట్లు ఎత్తి నాలుగు మీటర్ల మేర దిగువకు నీటిని విడుదల చేసామన్నారు.